# మరో మనిషి

## యామినీ సరస్వతి

పక పక నవ్వింది శైవాలిని. అతని మాటలకి. ఆ నవ్వుకి సిగ్గుపడ్డాడు నరేంద్రనాథ్. ఆ నవ్వుకే కాదు. ఆ విషయం చెప్పటానికే అతను సిగ్గుపడ్డాడు. "నిజం శైవీ! నేను కిళ్ళీ వేసుకోను!" అన్నాడతను మళ్ళీ. తను నవ్వుటాలకి అలా అన్నానని ఆమె అనుకుందేమోనని రెట్టించాడతను.

తెరలు తెరలుగా వస్తున్న నవ్వుని ఆపుకుంది శైవాలిని. నరేంద్ర ఊరకే చూస్తూ వుండిపోయాడు. అతనికి డిఫెండ్ చేసుకోవాలనిపించలేదు, కొద్దిసేపు అలా నవ్వి "ఎక్స్ క్యూజ్ మీ! యింకా యీ రోజుల్లోనూ కిళ్ళీ వేసుకోని వాళ్లున్నారంటే నమ్మలేక నవ్వొచ్చింది!" అందామె.

"అవును శైవా! నేను యింతవరకూ కిళ్ళీ వేసుకోలేదు. నా పెళ్లి రోజున మాత్రం మా మరదలు కారా కిళ్ళీ యిస్తే వేసుకున్నాను. అందులో ఆ అమ్మాయి నిజంగానే కారం వేసింది."

"ఊం! అయితే వ్రత భంగం అన్నమాట? పోన్లే అది యిక్కడే యీ పూటే ప్రారంభించు అంది కిళ్ళీ అందించబోతూ.

ఇబ్బందిగా ఫీలయ్యాడు.

"డైరెక్ట్ ఏ. సి. టి. వో. వి. . సొసైటీలో పేరున్న వాడివి. ఆఫ్టరాల్ కిళ్ళీ వేసుకుందుకే జంకితే రేపు ఎవ్వరయినా డిన్నర్ అరేంజ్ చేస్తే ఏం చేస్తావ్? ముందుగా విస్కీలో, రమ్మో, కాక్ టైలో, షాంపైనో యిస్తారే అప్పుడెలా?" అంది శైవాలిని.

నీరుకారి పోయాడు నరేంద్ర "నిజమా" "అన్నట్టు చూశాడతను.

"యస్! మన సి.టి ఓ. సారంగారు చూడు రంగు, రుచి, వాసన అన్నీ తెలుసుకున్న మహానుభావుడు! నరేన్! ఆయన జీతం మొత్తం బ్యాంక్‌లో వేస్తారు. నెలనెలా యింటికి కావలసినవి అన్నీ బవాన్లు షాపుల్లో పట్టుకొస్తారు. ఇంకో విషయం తెలుసా? ఇంటికి ఖాళీ జేబులతో వెళితే ఆవిడ అన్నం పెట్టదట షేం!షేం!

"లంచాలు పుచ్చుకుంటారా?"

"పుచ్చుకోరు! బలవంతంగా రక్తం పిండినట్టు పిండుతారు. ఇంకో న్యూస్ చెప్పనా? ఆవిడకి భర్త సండే ఆఫీసు కెళ్ళడని కోపం. అందుకే యిబ్బడిగా సోమవారం తీసుకెళ్ళాలి. ఈ మధ్య శాటర్‌డే కూడా సెలవిచ్చారని ప్రభుత్వాన్ని తిట్టిపోస్తోంది. పాపం ఆయనకి చాలా యిబ్బంది అయిపోయింది!"

లేవబోయాడు నరేంద్రనాథ్

"కూర్చోండి! మనకి బంధుత్వం వుంది. ఒకే ఆఫీసులో వర్క్ చేస్తున్నాం. జంకుతారేం?!

చూడు శైవీ! నా మిసెస్ సాయంకాలం ఆరు సమీపించే కొద్దీ నాకోసం ఎదురు చూస్తూ వుంటుంది!

"అయితే అక్కయ్య బాగా కండిషన్లో వుంచిందన్నమాట!" మళ్ళీ నవ్వుతో కిళ్ళీ అందించింది. ఈ పర్యాయం కాదన్లేక పుచ్చుకున్నాడు. నోట్లో వేసుకున్నాడు. "దట్స్ గుడ్!" అందామె,

"ఓకే! వస్తాను!"

"రేపు ఆఫీసులో కలుస్తాం కదా!"

"తలూపి వెళ్లేడతను.

ం ం ం ం

సాయంకాలం ఆరు గంటలనుంచీ భర్త రాక కోసం ఎదురు చూస్తోంది వైజయంతి. సామాన్యంగా అయిదున్నరకి అటూ యిటుగా వచ్చేభర్త యీ రోజు యింకా ఎందుకు రాలేదు అనుకుంటోందామె.

దాదాపు ఏడుగంటల సమయంలో రోడ్డు మలుపు తిరుగుతూ కనిపించాడు నరేంద్ర.అతన్ని చూడగానే ఆమె ముఖం విప్పారింది. మరో రెండు నిమిషాలలో యింటి ముందుకి వచ్చాడతను.

లోపలికి రాగానే "ఏమండీ యింత ఆలస్యమైంది" అడిగింది. అతను సమాధానం చెప్పటానికి నోరు తెరవగానే "హాయ్" అని కేకేసిందామె. ముఖమంతా సంతోషం కప్పేసింది. "కిళ్ళీ వేసుకున్నారా! అనిఅడిగింది ఆనందోత్సాహాలతో.

కాపీ చేస్తూ దొరికిపోయిన కుర్రాడిలా సిగ్గుపడ్డాడు నరేంద్ర అతను నోరువిప్పి సమాధానం చెప్పలేకపోయాడు. కానీ వైజయంతికి అతను కిళ్ళీ వేసుకోటం ఎంతో ఆనందంగా వుంది. దగ్గరగావచ్చి భర్త భుజాలు పట్టుకొని వేలాడుతూ ప్రేమగా అడిగింది "అబ్బ ఎన్నాళ్ళకి కిళ్ళీ వేసుకున్నారు, అసలే మీవి దొండపండ్లలాటి పెదాలా? ఈ కిళ్ళీ వేసుకుంటే యాపిల్ ముక్కల్లా వున్నాయి అలాగే కొరికేద్దామా అనిపిస్తుంది. నిజం!"

ఇబ్బందిగా ముఖం పెట్టాడతను.

"ఎలా, ఆఫీసులో పార్టీ వుండిందా? అందుకన్నమాట ఆలస్యమైంది? పోన్లెండి ఆఫీసరు బలవంతం చేశాడా? చూడండి! రేపటి నుంచి రెగ్యులర్‌గా కిళ్ళీ వేసుకోండి. లేదంటే తాంబూలం సామగ్రి అంతా తెప్పిస్తే రోజూ నేను మడుపు అందిస్తాను!" ఆనందోత్సాహాలు రెట్టింపు అంది వైజయంతి.

నవ్వాడు నరేంద్ర

ం ం ం ం

మరో వారం రోజులకి రోజూ కిళ్ళీ వేసుకునే అలవాటు పడ్డాడు. నరేంద్ర ఉదయం ఆఫీసు వెళ్ళేముందు యింటి వాళ్ళ అబ్బాయితో కిళ్ళీ తెప్పించి పెట్టేది వైజయంతి, అతనాఫీసులో లంచ్ అవర్లో టిఫిన్ తీసుకోగానే తాను శ్రద్ధగా యింటి వద్ద నుంచి తెచ్చిన కిళ్ళీ యిచ్చేది శైవాలిని. రాత్రి బెడ్‌రూంలో కిళ్ళీ వైజయంతి.

ఆరోజు రాత్రి పది గంటల వేళ భర్త పెదాముందున్న వైజయంతి అతని నోట గుప్పున సిగరెట్ వాసన రాగానే చప్పున వెనుకకి తగ్గింది ఆమె నొసలు ముడివడింది.

"సారీ జయా!"

అంతలో ఆమె ముఖం విప్పారింది "సిగరెట్ కాల్చారా?" అని అడిగింది.

అతనికో సంఘటన గుర్తుకుచ్చింది వెంటనే

ఆరోజు సాయంకాలం ఎవరో క్లర్క్ ట్రాన్స్‌ఫరయ్యాడని టీపార్టీ ఏరేంజ్ చేశారు. స్వీటు తిని. కారా పుచ్చుకుని, టీ తాగేక అందరికీ కిళ్ళీలందించారు. ఎర్రబడ్డ నోటికి సిగరెట్ ఆఫర్ చేశాడు ఆఫీసరు. ఇబ్బందిగా ముఖం పెడితే పెదవి విరిచింది శైవాలిని. అతనికి చప్పున ఆత్మహత్య చేసుకోవాలనిపించింది.

"తీసుకోవోయ్!" అన్నాడాఫీసరు.

అప్రయత్నంగా చేయి చాచేడు నరేంద్ర.

మెచ్చుకోలుగాను, వ్యంగ్యంగాను నవ్వింది శైవాలిని.

వణుకుతున్న చేతులతో సిగరెట్ ముట్టించబోయాడతను. నిప్పుపుల్ల ఆరిపోతే కో ఆఫీసరు నిప్పు పెట్టాడు. తొలిసారిగా సిగరెట్ దమ్ములాగగానే పొరపోయిందతనికి. ముఖం తిప్పుకొని నవ్వింది శైవాలిని.

అందర్నీ కాదని కొద్దిగా దూరం నడిచిందామె. ఏదో గుర్తుగా అతనూ అటు నడిచాడు. "కంగ్రాట్స్! మగాళ్ళనిపించుకుందికి మరో మెట్టు ఎక్కేరు." అంది. అది అభినందనో, వ్యంగ్యమో తెలియలేదతనికి. కానీ నోరంతా చేదుగా అయిపోయింది. మనస్సూ చేదు తిన్నట్టయింది.

"శైవీ!" అన్నాడు బాధగా.

"ఏం?" కళ్లెగరేస్తూ అడిగింది.

"మనిషి పర్‌ఫెక్ట్‌గా వుండకూడదా? హైక్లాస్ సొసైటి పేరుతో అంకచండాలం తింటూ, తాగరానిది తాగుతూ, సిగరెట్ జులాయి పెదవలా కాలుస్తూ, తిరుగుబోతులా కిళ్లీ నవుల్తూవుండాలా



వీటన్నిటికీ అలవాటు పడకపో అతను మొగాడు కాదా?!

నిదానంగా చూసింది వై ని. నరేన్ బాగా ఫ్రెండ్ అయ్యాడనుకొంది. సివ్‌గా నవ్వింది.

ఏదో సమాధానం చెప్పబో యింది.

అంతలో సి. టి. వో. కే య్యడంతో వెళ్లిపోయింది.

రిగి యింటికి రాగానే వైజయంతి తను సిగరెకా తా నందుకు సంతోషం వెలిబుచ్చగానే అతనిట సం టన అంతా గుర్తుకొచ్చింది.

"డామిట్!" అన్నాడు అప్రయత్నంగా

"ఏమిటి?" నివ్వెరపోతూ అడిగింది వైజయంతి

"చాలామంది ఆడవాళ్ళు రియల్ లైఫ్‌లో, కథల్లో నవ ల్లో, సిగరెట్ తాగే మొగాళ్లని, కేర్‌ఫ్రీగా

అంటున్నావ్"

ఫక్కున నవ్వింది ఆమె. 'నరేన్! వాళ్ల లైఫ్ తెలియదు. వీటన్నిటినీ దూరం చేసుకొని బ్రతికితేనే పర్‌ఫెక్టు లైఫ్ అనుకుంటారు. అంతా బి. సి. నాటి ఊహలు. !"

"జయా!"

"ఏం?"

"నేనూ బిసీ నాటి మనిషినే?!

కనుబొమ్మలు మూసిందామె

నేనుడిసెంబరు 24న పుట్టాను. బిఫోర్ క్రిస్ట్—"

విరగబడి నవ్విందివైజయంతి. చప్పున అతని ముఖాన్ని లాక్కుంది.

o o o o

కెవ్వుమంది శైవాలిని

చప్పున దూరమయ్యాడు నరేంద్ర "సారీ!" చెపుతూ.

రక్తసిక్తమైన పెదవిని నాలుకతో తడుపుకుంది. తన రక్తం తనకే ఉప్పగా అనిపించింది. గ్లాసుకోని విస్కీతో అద్దుకుంది. గ్లాసుని ఆమె పెదాల కందించి! రియల్లీ సారీ" అన్నాడు.

అంతలో నవ్వేసింది శైవాలిని

"యిది బావుంది. అంతలో నవ్వు అంతలో కోపం! అంతలో సంతోషం అంతలో బాధ. భావాలు ఎలా మారతయ్యబ్బా?

చిత్రంగా అడుగుతోన్న అతన్నిచూసి ఆమె మళ్లీ నవ్వింది "నరేన్! బాధలో సుఖం, సుఖంలో బాధ అంటే యిదే!

"శైవా!"

"ఊఁ"

"నువ్వు నిజంగా ఏంజిల్‌వి?

"ఎందుకు?"

"ఈ చలాకి తనం, ఈ అల్లరి మనసు, ఈ సొగసైన మనసు నన్ను తిప్పలు పెట్టాయి. కిళ్లీతో మొదలై కౌగిలి దాగా తెచ్చావు. టీ రుచి మరిగించి విస్కీదాకా రప్పించావు. నిజంగా జీవితంలో మాధుర్యం అంతా రుచి చూపుతున్నావు. థాంక్యూ వెరిమచ్!'

'నో! టుయూ—'

'శైవా!'

"ఊఁ"

"యిప్పుడు ఆఫీసు వదలగానే యింటికి వెళ్ళ బుద్ధి పుట్టదు. నేరుగా నీ గదికి వచ్చెయ్యాలని వుంటుంది!"

'కానీ మా యింటి వోనర్లు గుసగుసలు పోతున్నారు—'

'యిల్లు మారితే సరి!'

"ఏ యిల్లయినా అంతే !"

"మరేంచేద్దాం?"

"దూర దూరంగా వుందాం గాసిప్స్ ఆగిపోతాయి. నేను రూం ఛేంజ్ చేస్తాను. లొకాలిటీ మారుతుంది. ఓ నెలో రెండు నెలలో గడిచాక తిరిగి కలుసుకుందాం!"

"అమ్మో! రెండు నెలలు నీకు దూరంగా వుండాలా?"

నవ్వింది శైవాలిని. "రోజూ ఆఫీసులో చూస్తూనే వుంటావుగా?"

'శైవా!'

"మా యింటికి వచ్చెయ్!"

"సిస్టర్!"

"నథింగ్ డూయింగ్. వైజయంతి అడ్డు చెప్పదు?"

"యూఁ నువ్వెంత అమాయకుడివి. ఆడవాళ్లు అలా పంచుకోలేరు?"

"నే నొప్పిస్తాగా!"

"ఒప్పిస్తావా? నొప్పిస్తావా?"

"నొప్పించి నా ఒప్పిస్తాను"

"ఊఁహూ సాధ్యంకాదు!"

o o o o

"ఊఁహూఁ వీలుకాదు. ఎవరో అమ్మాయి మన యింటిలో వుంటమేమిటి? ఇన్నాళ్లూ ఎలా వుందో అలాగే వుంటుంది మైడియర్ హస్బెండ్. అత్తా మామలే బాదర బందీ అనుకుని మనం ఫ్రీగా వుంటే మధ్యన ఈ మరో మనిషి ఎవరు?

తలవంచుకున్నాడు నరేంద్ర.

అతనికంతా చెప్పెయ్యాలనిపించింది.'జయా!" అన్నాడు వణుకుతున్న గొంతుకతో.

"ఎందుకండీ అంతగా యిదవుతారు? ఎవరో ఏమిటో మనకెందుకు గొడవ? హాయిగా జాయిఫుల్‌గా వుండకుండా?"

"జయా! నీకు తెలియదు!"

"ఏమిటి?"

"జయా ! నేను మారిపోయానా?"

'అవుననుకోండి. కారా కిళ్లీ వేస్తున్నారు, సిగరెట్ కాలుస్తున్నారు. అప్పుడప్పుడూ డిన్నర్స్‌కి వెళుతున్నారు! మా వూలు ట్వెంటీ ఫస్ట్ సెంచరీ మగాడిలా వున్నారు. దానికేం?

"దానికేం అని కాదు. యివన్నీ ఎలా అలవాటయ్యాయనుకుంటున్నావు?"

నలుగురితో తిరుగుతున్నారు. కంపెనీ కోసం అలవాటయ్యాయి."

"ఊఁహూఁ కాదు!"

"మరి!"

ఎటో చూస్తూ అన్నాడు' వీటికి కారణం శై..?"

ఉలికి పడింది వైజయంతి

"అవును! శైవాలిని మా మామయ్యకూతురు. మాకూ వాళ్లకి చాలా సంవత్సరాలుగా రాకపోకలు లేవు అందుకే మన పెళ్లికి వాళ్లు రాలేదు. కానీ జయా! ఈ ఆఫీసుకి ఆవిడ ఈ మధ్యే ట్రాన్స్‌ఫర్ అయి వచ్చింది, తొలిసారిగా టీ పార్టీలో నాతో టీ తాగించి, కిళ్లీవేయించింది, తర్వాత ఒక్కొక్క మెట్టు ఎక్కించింది! తనలో అనుకున్నట్టుగా అన్నాడు.

"ఇప్పుడునేరుగా యింటికివస్తానంటుంది,అవునా"

"తను అన్లేదు? నేనే రమ్మన్నాను. నేను ఆఫీసు వదిలాక తనతో కలిసి తన గదికి వస్తున్నాను. నీతో ఆఫీసు పని అంటున్నా నువ్వునమ్మేవు. నేను రోజూ తనగదికి రావటం యింటివాళ్లకి యిష్టం లేదంది శైలి, అందుకే మనింటికే రమ్మన్నాను!"

రవరవ మంటోంది వైజయంతి, వక్లం కారం రాసి నిప్పుసెగ చూపినట్టుగా వుంది. తకు తెగించాడు!' అనుకుంది. యిక లాభంలేదు అని అనుకుంది హద్దుల్లో పెట్టెయ్యాలనుకు అనుకుంది. "చూడండి! మీరు అంతా యథార్థమే చెప్పారనుకుంటున్నాను!"

ఆమె మాటకి అడ్డొస్తూ యస్! సెంట్ పర్సెంట్ కరెక్ట్!" అన్నాడు.

"కానీ మీ సిన్సియారిటీ మెచ్చుకోకుండా వుండలేకున్నా, మీనిజాయితీకి నొచ్చుకుంటూకూ వున్నాను. నేను నాభర్త ఫ్రీగా వుండాల కున్నాను. సోషల్‌గా వుండాలనుకున్నా అంతేకానీ మరో ఆడదానికి బానిసగా వుండాలనుకోలేదు. యింట్లో పంచభక్ష్య పరమాన్నాలు వదిలివీధిలో హోటల్లోటిఫిన్‌తినేమన స్తత్వంమగాడనేది మా అత్తయ్య. చచ్చి ఎక్కడుందో యదార్థం చెప్పింది.

మీరు—నేనూ కలసి నిర్మించుకున్న స్వర్గం యిది. ఈ స్వర్గంలో డెవిల్స్‌కి స్థానంలేదు. భార్యాభర్తల మధ్య మరో మనిషి చోటు చేసుకుంటం నా కిష్టంలేదు. నేను మరో స్త్రీవాసన సహించలేను." దృఢంగా నిశ్చలంగా కఠిన కంఠంతో అంది వైజయంతి.

"కానీ జయా! నేను—నేను—కమిట్ అయ్యా" తడబడుతూ అన్నాడు నరేంద్ర.

"చూశారా మీ తడబాటు? మీ అశక్తత? అనండి యిల్లీగల్ కనెక్షన్‌లోని బలహీనత? మీ నావారు. మీ మనస్సు, తనువు అంతా నా స్వంతం — యిందులో యితర్లకి షేర్ లేదు కాదని ఎవరైనా దోచుకుంటే పాతకాలంనాటి సుమతిలాగ వుండను. నరికేస్తాను అడ్డంగా భర్తని యింట్లో బంధించి, నా కొంగున వేసుకుంటాను... అప్పటికీ సాధ్యంకాకపోతే ఉరేసుకుంటాను అంతేకానీ కలిసి పంచుకోలేను!" ఉద్వేగంగా అంది వైజయంతి.

చప్పున ఆమె భుజాలు పట్టుకున్నాడు నరేంద్ర.

o o o o

మరుసటి వారం వీకెండ్‌లో టీ పార్టీ అరేంజ్ చేశారు సిబ్బంది. స్వీట్ కారా తీసుకుని టీ తిరస్కరించాడు. కిళ్లీ ఆఫర్ చేశారు ఎవరో. మృదువుగా తిరస్కరించి "టీ. కాఫీ, కిళ్లీ, సిగరెట్ అన్నీ మానేశాను, నేను పాతలైఫ్‌కి ఎండ్ చెప్పేశాను!" అన్నాడు నవ్వుతూ.

గత పదిరోజులుగా తను పిలిచినా రాకుండా తనెందుకు రాకుండా ముభావంగా వుంటున్నాడో అర్థమైంది శైవాలినికి. ముంగొంగు పసిడి పోయినట్లుగా అనిపించిందామెకి.